# కేంద్ర జీఎస్టి అధికారులు తనీఖీలు...!

**- ఐటీ, సీటీవో దాడులంటూ సోషల్ మీడియా లో వైరల్.**
**పలువురు వ్యాపారులు దుకాణాలు మూసివేత**



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:**
ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలో కేంద్ర జీఎస్టి అధికారులు మంగళవారం ఆకస్మిక తనీఖీలు నిర్వహించారు. మండల కేంద్రం కు చెందిన ఓ వ్యాపారి దుకాణంలో హైద్రాబాద్ నుంచి వచ్చిన కేంద్ర ప్రత్యేక జీఎస్టి అధికారులు తనీఖీలు చేపట్టారు. సదరు వ్యాపారి కి నోటీసులు జారీ చేసి... తనీఖీలకు ప్రత్యేక బృందం తనీఖీలు చేపట్టారు...

2 లో



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 4 | ఫిబ్రవరి | 2026 | పేజీలు :5

# తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి


**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**- ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ**
**- పారిశుధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి**
**- భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు**
**- మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**
ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని,ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు.తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు.జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు.భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు...

# యడవల్లిలో కరెంట్ సబ్ స్టేషను ఏర్పాటుకు డిప్యూటీ సీఎం గ్రీన్ సిగ్నల్..

**- కందిమళ్ళ వీరబాబు అధ్వర్యంలో డిప్యూటీ సిఎం భట్టి దృష్టికి**
**- స్పందించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**
**- స్థలాన్ని కేటాయించుతూ ఆర్డర్ కాపీని పంపించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ముదిగొండ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి ) :**
ముదిగొండ మండలం యడవల్లిలో గ్రామంలో నూతంగా ఏర్పాటు చేయనున్న కరెంటు సబ్ స్టేషనుకు రెవిన్యూ అధికారులు, కరెంటు డిపార్ట్మెంట్ అధికారులు స్థల స్వాధీన పత్రాలను గతంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించగా, నేడు రాష్ట్ర ప్రభుత్వం సబ్ స్టేషన్‌కు స్థలాన్ని కేటాయించుతూ ఆర్డర్ కాపీను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా యడవల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మధిర బీ బ్లాక్ అధ్యక్షులు కందిమళ్ళ వీరబాబు అధ్వర్యంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్ళటంతో వెంటనే స్పందించిన డిప్యూటీ సిఎం సబ్ స్టేషనుకు సంబంధించిన నివేదికను పంపించమని ఆదేశాలు ఇవ్వటంతో, కరెంటు డిపార్ట్మెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి యడవల్లి గ్రామ రెవెన్యూలోని గల స్థలాన్ని పరిశీలించి సబ్ స్టేషన్ కు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా కందిమళ్ళ వీరబాబును యడవల్లి గ్రామస్థులు, మండల నాయకులు అభినందించారు. అయన మాట్లాడుతూ యడవల్లి గ్రామంలో అడిగిన వెంటనే స్పందించి యడవల్లి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరుకు స్థలాన్ని కేటాయించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి యడవల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యడవల్లి గ్రామ రెవెన్యూ 294 సర్వే నెంబర్లలో ..

# ఐకెపి లో క్వింటా ధాన్యానికి 12 కేజీలు కోత విధించి సొమ్ము చెల్లించారని కలక్టర్ కు రైతులు మోర"

**- మిల్లర్ల నుండి అన్ని ట్రక్ షీట్ లు తెప్పించి న్యాయం చేస్తాం:శ్రీలత( సివిల్ సప్లై డి.ఏం)**




**వేంసూరు ఫిబ్రవరి 03ప్రజాజ్యోతి**
ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని లచ్చన్నగూడెం గ్రామంలో గతేడాది సారవ వరి పంట కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 12/23 సన్నరకం (సాంబ) వరి ధాన్యానికి క్వింటాకు 4 నుండి 5 కేజీల వరకు కోత విధిస్తున్నట్లు వారికి అనుకూలంగా ఉన్న కొందరి రైతులకు తెలిపి 12కేజీలు చొప్పున కోత విధించి మిల్లర్లు సొమ్ము తమ బ్యాంకు ఖాతాలలో జమ చేశారని తమకు న్యాయం చేయాలని నష్టపోయిన రైతులు గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఇమ్మడి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలోని కలక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ కు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,శీలం సత్యనారాయణరెడ్డి,అర్వపల్లి జగన్మోహన్ రావు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ల నాయకత్వంలో మోర పెట్టుకున్నారు.సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలక్టర్ కు ఇచ్చారు.ఆయన స్పందిస్తూ పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా సివిల్ సప్లై డి.ఏం.శ్రీలత కు బాధ్యత అప్పగించారు.ఈ సందర్భంగా రైతులు శ్రీలత కు వివరాలు వెల్లడిస్తూ ట్రక్ షీట్లు ఇవ్వమని అడిగినా ఇవ్వడం లేదని,గడప గడపకు ..

# తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని,స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు.పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని,గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్,తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ దొంగల ముఠా అరెస్ట్ -- నిందితులు రిమాండ్‌కు

## సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 3: ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిసర గ్రామాల్లో గత ఆరు నెలలుగా రైతుల బావుల వద్ద ఏర్పాటు చేసిన మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కూచిపూడి జగదీష్ వివరాల ప్రకారం, మండల పరిసర గ్రామాల్లో అర్ధరాత్రి వేళల్లో మోటార్లను దొంగిలిస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ముఠాపై పోలీసులు నిఘా ఉంచారు. ఈ క్రమంలో తిరుమలాయపాలెం కొక్కిరేణి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఆటోలో మోటార్లు తీసుకెళ్తున్న ముగ్గురు అనుమానితులను ఆపారు. పోలీసులను గమనించిన ఒకరు అక్కడి నుంచి పరారయ్యాడు. మిగిలిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు మోటార్ దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. వారి చూపిన ఆధారాలతో దాచిపెట్టిన మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులు బానోత్ సురేష్, బానోత్ సుమన్ (మరిపెడ మండలం, చోక్లా తండ (గ్రామం) కాగా, పరారీలో ఉన్న నిందితుడు గుగులోత్ నవీన్ (బచ్చోడు తండా (గ్రామం)గా గుర్తించారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 7 మోటార్లు, 1 ఆటో, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను ఈరోజు కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.



# జోరుగా హుషారుగా బిఆర్ఎస్ అభ్యర్థి స్వరూప రాణి మహిళలతో ప్రచారం..

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**

వైరా పురపాలక ఎన్నికల్లో ప్రచార జోరు ఊపందుకుంది టిఆర్ఎస్ పార్టీ నామినేషన్ నుండే ప్రచారం ఉపు తీసుకొచ్చారు. మంగళవారం ఐదవ వార్డ్ లో బిఆర్ఎస్ చైర్పర్సన్ అభ్యర్థి కట్ట స్వరూపరాణి భారీగా మహిళలతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే, మున్సిపాలిటీని సుందరంగా తయారు చేస్తారని, అభివృద్ధే,లక్ష్యంగా పనిచేస్థానని అన్నారు. ఐదో వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు ఆమె వెంట ఖమ్మం నగర మాజీ వైస్ మేయర్ బత్తుల మురళి 12వ బిఆర్ఎస్ అభ్యర్థి మాదినేని సునీత, కొల్లు పద్మ, ఖమ్మం కార్పొరేటర్ ప్రశాంతి, ఎనమద్ది శ్రీనివాస్ మంజుల,



కట్ట పద్మ ఏలూరు శ్రీనివాసరావు, కర్నాటి వీరభద్రం, బుచ్చి రామారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి లో క్వింటా ధాన్యానికి 12 కేజీలు కోత విధించి సొమ్ము చెల్లించారని కలక్టర్ కు రైతులు మొర"

(మొదటి పేజీ తరువాయి)

తిరుగుతూ ముందే కోత విషయం చెప్పారని,రైతులు ఇష్టపడి ఒప్పుకున్నారని రాసిన దరఖాస్తుపై మేము ఇటీవల మాకు న్యాయం చేయాలని వేంసూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశాక ఐకెపి సిబ్బంది కొంతమందితో సంతకాలు చేయించారని తెలిపారు. అట్టి తప్పుడు దరఖాస్తును మీకు వాట్సాప్ లో కూడా పెట్టీ మిమ్మలను తప్పు దోవ పట్టించడానికి యత్నాలు చేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయ అడ్డుగోడలు పెడుతున్నారని నష్టపోయిన రైతులు అందరికీ పార్టీలకతీతంగా నష్టపోయిన సొమ్మును మిల్లర్ల నుండి ఇప్పించాలని శ్రీలత ను కోరారు. దీంతో అసలు సొమ్ముతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రైతులపై గౌరవంతో ప్రకటించి ఇస్తున్న బోనస్ సొమ్ము కూడా నష్టపోయామని న్యాయం చేయాలని వేడుకొన్నారు. ఆమె స్పందిస్తూ నేలకొండపల్లి మిల్లర్ల నుండి అన్ని ట్రక్ షీట్స్ తెప్పించి లోపాలను పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో: నాయుడు శ్రీనివాసరావు,సిద్ధినిబోయిన వెంకటరమణ,బోయినపల్లి సత్యనారాయణ,పత్తేపరుపు రామాంజనేయులు,లక్ష్మయ్య,ఇమ్మడి పుల్లారావు,మా రాఘవరావు,పోలంపల్లి హనుమంతరావు,పర్సా నాగేశ్వరరావు,ఉమ్మడి యాకోబు,రాయల నరసింహారావు,పిల్లి వెంకటేశ్వరరావు,నాయుడు నరసింహారావు,ఇమ్మడి శంకరరావు,నందికోల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యడవల్లిలో కరెంట్ సబ్ స్టేషను ఏర్పాటుకు డిప్యూటీ సీఎం గ్రీన్ సిగ్నల్..

(మొదటి పేజీ తరువాయి)

33 కుంటలు భూమిని కరెంటు సబ్‌స్టేషన్ కొరకు కరెంటు డిపార్ట్మెంట్ కు స్వాధీనపరిచిన రెవెన్యూ అధికారులు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యడవల్లి గ్రామ సర్పంచి యరకల భారతమ్మ రాష్ట్ర ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగానీ కాశయ్య, గుంజులూరు వీరయ్య , యడవల్లి మాజీ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మెకు సిద్ధమైన ఆశాలు

**- మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియాంక కు సమ్మె నోటీసు**



**వేంసూర్ ఫిబ్రవరి 03( ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తశీగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో మేము సైతం పాల్గొంటున్నామని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల ఆశాలు తెలిపారు. లేబర్ కోడ్లు రద్దు కాకుంటే తమకు కనీస వేతనం వచ్చే అవకాశం లేదని మేము సమ్మె లో పాల్గొంటున్నామని తెలుపుతూ మంగళవారం మధ్యాహ్నశీ బోజన విరామ సమయంలో సమ్మె నోటీసును సీఐటీయూ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియాంక కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో:మల్లూరు చంద్రశేఖర్,అరుణ,స్వాతి,పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె పోస్టర్ ఆవిష్కరణ.

**కారేపల్లి, జనవరి 3, ప్రజా జ్యోతి:** ఫిబ్రవరి 12న జరిగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని. టీయూసీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య మంగళవారం సింగరేణి మండల కేంద్రమైన



కారేపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ లు ఈనెల 12 న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అధికార యంత్రాంగం యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు ధారావత్ సక్రు, ఖైరుద్దీన్, వీరు, కళావతి ,ఇబ్రహీం, లక్ష్మీనారాయణ, మీరా, హుస్సేను,తదితరులు పాల్గొన్నారు

# యూరియా ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకోవచ్చు

**- జిల్లాలో ఎక్కడ నుంచైనా యూరియా పొందవచ్చు**
**- కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్**



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** యూరియా ను రైతులు ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకోవచ్చునని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం మొక్కజొన్న, వరి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కత్తెర పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వరి లో అగ్గి తెగులు నివారణ కు రైతులకు పలు సూచనలు చేశారు. పలు దుకాణాల ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు... కూసుమంచి డివిజన్ లో 80 వేల ఎకరాలలో వరి. 16,800 ఎకరాలలో మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు, మొక్కజొన్న లో కత్తెర పురుగు పీడిస్తుందని అన్నారు. వాటి నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు యూరియా కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వలన జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉన్న తీసుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే తప్పకుండా ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని అన్నారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న 57 సొసైటీల ద్వారా రైతులకు యూరియా ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతులు నానో యూరియా, డీఏపీ వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ దండా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి... గెలిపించండి ప్రజాసేవ చేస్తాను...నజీమా

**- 7వ వార్డు ప్రచారంలో నజీమా షరీఫ్**



**సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి)** ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తూ, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ,మంచికి,చెడుకు వారికి తోడుగా ఉంటూ, వారి అవసరాలకు అనుగుణంగా, సహాయ సహకారాలు అందిస్తున్న ఏడవ వార్డు మహమ్మద్ నజీమా షరీఫ్ వారి సేవలను చూసి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మున్సిపాలిటీ ఎలక్షన్లో టికెట్ ఇచ్చి బి ఫామ్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ పెద్దలు వార్డు ప్రజలతో కలిసి ముమ్మరంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ, నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, కరోనా వంటి విపత్కర సమయాలలో మా కుటుంబం ఎంతోమందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిందని, రాజీవ్ కాలనీలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉన్న అందరి సహాయ సహకారాలు తీసుకొని అండగా మేమున్నాము అంటూ భరోసా కల్పించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా తోడుగా ఉంటున్నామని ప్రజా సేవ చేసేందుకు అధిష్టానం, పెద్దలు అవకాశం కల్పించారని,వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరికి సహాయంగా ఉంటానని,ఎటువంటి ఇబ్బంది కూడా రానీయనని మీరందరూ నన్ను ఆదరించి గెలిపిస్తే,మరింత సేవలు చేస్తానని, పెద్దల ఆశీస్సులు ఉన్నాయని అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ఏ నిర్ణయం తీసుకున్న అందరం కలిసి సమిష్టిగా అభివృద్ధి చేసే విధంగా నిర్ణయం తీసుకుందామని, హస్తం గుర్తుపై మీ ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తూ, అందరితో మాట్లా డుతూ అభివృద్ధికి తోడుంటాను, ఆశీర్వదించండి అంటూ ప్రచారాన్ని జోరుగా సాగించారు. మీరందరూ కచ్చితంగా గెలిపించి రాజీవ్ కాలనీ అభివృద్ధి పురోగతిని మార్చుకుందామని, మీలో ఒకరిగా ఆశీర్వదించి,మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి... జొన్నలగడ్డ

**- జోరు ప్రచారంలో 16వ వార్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీను**



**సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ 16వ వార్డు అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీనివాసరావు (దేవి స్వీట్స్)స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,పట్టణ కాంగ్రెస్ పెద్దలు,నాయకులు అందరందరితో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని మొదలుపెట్టారు. మంగళవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బి ఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన డోర్ టు డోర్ ప్రచారం చేసుకుంటూ,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైతుందని, ప్రతి నిరుపేద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి,అభినందించి గెలిపిస్తే ఇంకా మెరుగైన సేవలు చేస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచుతానని,ఓటర్ మహాశయులకు వేడుకొన్నారు. తొలిసారి ప్రజలకు సేవ చేసే అవకాశం భాగ్యం కల్పించిన పెద్దలకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను అభివృద్ధి చేస్తుందని మీరందరూ ఏకతాటిపై ఉండి నన్ను గెలిపిస్తే అందరూ సమిష్టి సహాయ సహకారాలతో వార్డును అభివృద్ధి పదంలో ముందు ఉంచుదామని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. మీ అమూల్యమైన ఓటు అస్త గుర్తుపై వేసి మంచి మెజారిటీ అందించాలని మనస్ఫూర్తిగా ఓటర్ మహాశయులను కోరినారు.

# గెలుపు దిశలో 13వ వార్డు మెంబర్ ఉప్పు నాగమణి

**- అధిష్ఠానం అండదండలు ఉన్నాయి గెలిపించండి**
**- ప్రజాసేవలో ముందుంటాను.. ఆశీర్వదించండి ఉప్పు నాగమణి**



**సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి) :** ప్రజాసేవ చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం,13వ వార్డు ప్రజలు అవకాశం ఇచ్చినందుకు నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ అధిష్టానం, పెద్దలు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు అందరి సహాయ సహకారాలతో మంగళవారం బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పు నాగమణి వార్డుల్లో కలియ తిరుగుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పరిపాలన గురించి వివరిస్తూ,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి, అందరి నిర్ణయంతో గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో, అందరి సమిష్టి కృషితో అభివృద్ధి చేద్దామని,ప్రతి ఒక్కరిని వేడుకొన్నారు. మీ అమూల్యమైన ఓటు అస్తలు గుర్తుపై వేసి గెలిపించాలని అత్యధిక మెజారిటీ స్థానిక ఎమ్మెల్యేకు అందించాలని ఆమె ప్రజలకు విన్నవించారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని సమస్యలు లేని జవహర్ నగర్ ను, అభివృద్ధిలో ముందు ఉంచుతానని ప్రచార సాగించారు. ఇప్పటికే జవహర్ నగర్ కు మంచి అభివృద్ధి జరిగిందని ఇంకా అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభివృద్ధి చేసే వారికి సహకరించాలని ఓటర్ మహాశయులకు విన్నవించుకున్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ఐఎన్టీయూసీ ప్రచారం



**సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐఎన్టీయూసీ నాయకులు వివిధ వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ప్రచారంలో భాగంగా 13 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పు నాగమణి హనుమంతరావు గెలుపు కోసం మంగళవారం ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి కుమార్,బిజ్జా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పలు అభివృద్ధి పనులు , పేదల కోసం ఉచిత పథకాలు సన్న బియ్యం , 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రైతు రుణమాఫీ , మహిళలకు వడ్డీ లేని రుణాలు , ధాన్యంకు రూ. 500 బోనస్,అరులైన పేద కుటుబాలకు రేషన్ కార్డులు, వచ్చే రోజుల్లో రేషన్ దుకాణం నుంచి 08 నిత్యవసర వస్తువుల పంపిణీ ,ఇళ్ల స్థలం లేని పేదలకు స్థలం కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం వంటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ,స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ఆశీస్సులు,నియోజకవర్గ అభివృద్ధి ఉప్పు నాగమణి హనుమంత రావు అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నట్లుగా స్థానిక ప్రజానికం భావిస్తున్నారు. ఈ సందర్భంగా తనను ఆశీర్వదిస్తే స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ సహాయ సహకారాలతో 13 వ వార్డును అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర జీఎస్టి అధికారులు తనిఖీలు...!

**- ఐటీ, సీటీవో దాడులంటూ సోషల్ మీడియాలో వైరల్.**

**పలువురు వ్యాపారులు దుకాణాలు మూసివేత**



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలో కేంద్ర జివిస్టి అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రం కు చెందిన ఓ వ్యాపారి దుకాణంలో హైద్రాబాద్ నుంచి వచ్చిన కేంద్ర ప్రత్యేక జీఎస్టి అధికారులు తనిఖీలు చేపట్టారు. సదరు వ్యాపారి కి నోటీసులు జారీ చేసి... తనిఖీలకు ప్రత్యేక బృందం తనిఖీలు చేపట్టారు. సదరు వ్యాపారి ఐరన్. సిమెంట్ వ్యాపారాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. క్రయ, విక్రయాలకు సంబంధించిన బిల్లులను తనిఖీ చేశారు. జీఎస్టి చెల్లింపుల ను పరిశీలించారు. రికార్డుల ప్రకారం స్టాక్ ఉందా లేదా అని గోడౌన్ వద్ద కు వెళ్లి తనిఖీ చేశారు. జీఎస్టి అధికారులు తనిఖీలు చేస్తున్న విషయం ను తెలుసుకున్న పలువురు వ్యాపారులు దుకాణాలను మూసివేశారు. ఇది ఇలా ఉండగా...నేలకొండపల్లి లో వ్యాపారుల ఇళ్ల పై ఐటీ, సీటీవో ఇతర సంస్థల దాడులు అంటూ సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో ఒక్కసారిగా పట్టణంలో వ్యాపారులు ఉలిక్కిపడ్డారు.

## అభివృద్ధి,సంక్షేమాలే మున్సిపల్ గెలుపుకు సోపానాలు...

### ఎమ్మెల్యే రాగమయి

### - మున్సిపాలిటీ గెలుపు కాంగ్రెస్ పార్టీదే



**సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి) :**

సత్తుపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడి,నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ మంగళవారం అభ్యర్థులకు బి ఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు బీఫామ్ అందజేసే జాగ్రత్తగా ప్రచారం చేయాలని,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే,వారే మనకి గెలుపుకు రాజబాట వేస్తారని అభ్యర్థులకు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని,ఏ ప్రభుత్వం కూడా ఇంత అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని మన మున్సిపాలిటీ అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ ప్యానెల్ కైవసం చేసుకుంటుందని, ప్రజల గుండెల్లో కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలు నిలిచి ఉన్నాయని అవే మన గెలుపుకు సోపానాలుగా బాటలు వేస్తాయని తెలియజేశారు. ప్రతి నిరుపేద ఒక సంక్షేమ పథకం పొందింది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని, మున్సిపాలిటీ కూడా అదే బాట లో గెలుస్తుందని, అభివృద్ధికి డోకా ఉండదని వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త గెలిచేంతవరకు కష్టపడాలని, ఎంతోమంది ఎన్నో కుయుక్తులు చేస్తారని, వాటన్నిటిని లెక్కచేయకుండా మన కాంగ్రెస్ అభ్యర్థులని గెలిచేంతవరకు పోరాటం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, వార్డు అభ్యర్థులు,కాంగ్రెస్ నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**
**1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు**
**వైరా మండలం పాలడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలును తనిఖీ చేసి,విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను పరిశీలించారు.మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు.బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు,పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు.ముందుగా పాఠశాల ఆవరణలోని కిచెన్ లో వండిన అన్నం,కూరలను కలెక్టర్ పరిశీలించారు. భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం మంచిగా ఉంటుందా, కోడిగుడ్డు మెనూ ప్రకారం పెడ్డుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు.ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బోధన అందించాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు.ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేషు బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు,రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**వార్డు అభ్యర్థులకు పారదర్శకంగా ఎన్నికల గుర్తులను కేటాయించాలి**
**ఆధికారులు ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**
**వైరా తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల అభ్యరుల గుర్తుల కేటాయింపు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వైరా తహసీల్దారు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వైరా మున్సిపాలిటీ వార్డు అభ్యర్థుల బీ-పామ్ పరిశీలన,స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ ప్రతాలు, బీ-ఫామ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు,మున్సిపల్ కమిషనర్లు,ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో కలిసి పని చేసి మన జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిగే విధంగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు.ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల తర్వాత ఉపసంహరణ, రాజకీయ పార్టీ ల బీ-ఫామ్ పరిశీలన చాలా ముఖ్యమైన అంశమని వివరించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని, నామినేషన్ల అప్పీళ్ళ పరిష్కారం, బీ-ఫామ్ లేని అభ్యర్దులు స్వతంత్ర అభ్యర్థులు గా ప్రకటన, గుర్తుల కేటాయింపు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఏలాంటి తొందరపాటు లేకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్,వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్ బాబు,మున్సిపల్ కమీషనర్ గురులింగం,ఎంపీడీవో తేజావత్ సక్రియ,ఎంఈఓ వెంకటేశ్వర్లు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజులో మారిన వైరా పురపాలక రాజకీయం..

## - వ్యూహాత్మకంగా చక్రం తిప్పిన బొర్ర..

## - కాంగ్రెస్ బీఫాంల ఉత్కంఠ ఎన్నిక ఫలితాలను మరిపించింది..

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**

వైరా పురపాలక ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. గత వారం రోజులుగా కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య ఉన్న అంతర్గత పోరుతో సఖ్యత కోసం స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సభలు, సమావేశాలు జరిపారు. ఏకాభిప్రాయం కోసం తీవ్రంగా కృషి చేశారు. జిల్లా ఇన్చార్జిగా ఉన్న మంత్రి కొండ సురేఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. రెబల్స్ అభ్యర్థులకు తావు లేకుండా కాంగ్రెస్ కుటుంబంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి మున్సిపాలిటీనీ కైవసం చేసుకోవాలని సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి కాంగ్రెస్ చైర్ పర్సన్ అభ్యర్థిగా మొదట వినిపించింది. ఆస్ట్రేలియాలో ఉన్న దుర్గాప్రసాద్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగానే ఇండియాకు వచ్చారు. గత నాలుగు ఐదు రోజులుగా ఉత్కంఠంగా సాగిన చర్చల్లో మంగళవారం మార్క్ ఫెడ్ మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అనూహ్యంగా చక్రం తిప్పారు. 11,



15 వార్డులలో నామినేషన్ వేసిన ఇందుమతి పోటీ

నుండి తప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏమైనా జరగొచ్చు అన్నట్టు వర్గ విభేదాల్లో బొర్ర వర్గం గట్టిగా పట్టుబట్టడంతో, ప్రజాదారణ ఉన్న గెలుపు గుర్రాలకే సీట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ నిర్ణయం ఉండటంతో, ఈ మేరకు రాష్ట్రకమిటీ, బొర్ర రాజశేఖర్ కి అవకాశం ఇచ్చారు. డబ్బుతో కూడుకున్న ఎలక్షన్ కావడంతో పొంగులేటి వర్గం ఎన్నికల రంగంలోకి దిగితే గెలుపు ఈజీ అవుతుందని పార్టీ అభిప్రాయబడినట్లు తెలిసింది. బొర్ర కుటుంబానికి వైరా మేజర్ పంచాయతీ నుండి మున్సిపల్ ఎన్నికలు దాకా ప్రజలతో బలమైన సంబంధం ఉంది. పుర ప్రజల్లో ప్రజాదారణ కలిగిన నాయకుడిగా ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించగలరనే పేరుంది. మూడో వార్డు నుండి పోటీ చేస్తున్న బొర్ర ఉమాదేవి కాంగ్రెస్ చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రచారం జరుగుతుంది. కాంగ్రెసులో గ్రూపు రాజకీయాల వల్ల బిఆర్ఎస్ గెలుస్తుందని ఆశించిన ఆ పార్టీకి నిరాశ ఎదురయిందని, రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు



**నెలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:**

మండల కేంద్రంలోని రాయిగూడెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో రాయిగూడెం గ్రామంలో నూతనంగా 10లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లు నిర్మాణనికి గ్రామ సర్పంచ్ బోయిన వేణు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. గ్రామంలో వేగంగా పారిశుద్ధ్య పనులు చేపిస్తున్నామని, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ సెక్రెటరీ హనుమంతరావు నంబూరీ రామారావు బైరు లక్ష్మీనారాయణ కాలింగి వెంకన్న బోయిన కృష్ణయ్య తీగ రామయ్య బోయిన బ్రహ్మం శీతల వెంకటేశ్వర్లు కాలింగ్ వీరబాబు మేకల మాధవి ఎన్నబోయిన నాగరాజు లక్క నాగరాజు వెన్నబోయిన నాగరాజు యేసు రత్నం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

### కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ వ్యతిరేకంగా నిరసన

### సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**

29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ ను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం ఉప సంహరించుకోవాలి, పేదలకు పనికి గ్యారంటీ కల్పిస్తున్న వీ+చీ=జు+రూ చట్టాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై జాతీయ కార్మిక సంఘాలు. ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై 2026 ఫిబ్రవరి 12న జరుగనున్న ఒక్క రోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటుందని తెలియజేస్తూ ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కు ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయల లాభాలు చేకూర్చే ప్రాజెక్టులు కట్టబెట్టిందని, కార్పొరేట్ల, సంపదపై పన్ను మినహాయింపులు ఇచ్చిందని, కార్మికుల ఉద్యోగ భద్రత, ఉపాధి హామీపై ఒక్క మాట కూడా బడ్జెట్లో




లేదని, కొద్దిమంది కార్పొరేట్ల సంపదను పెంచేందుకు కోట్లాది ప్రజల జీవన హక్కులను తాకట్టు పెట్టేదిగా ఉందని, ఉపాధి సృష్టి పేరుతో శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు,గిగ్,ఔట్సోర్సింగ్ ఉపాధిని పెంచే బడ్జెట్గా ఉందని, కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన, కనీస వేతనాల పెంపు, అసంఘటితరంగ కార్మికులు, స్కీం వర్కర్లకు సంబంధించి సామాజిక భద్రత అయిన పెన్షన్,ఈఎస్ ఐ, పీఎఫ్ లాంటి వాటి అమలుపై ప్రస్తావన లేదని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు వల్ల నష్టపోయే కార్మికుల గురించి పట్టించుకోలేదని ఈ బడ్జెట్ అసమానతల్ని పెంచేదిగా ఉందన్నారు. కార్మికవర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్ రద్దుకు, కనీస వేతనం రూ. 26,000/- ల డిమాండ్, స్కీమ్ వర్కర్సు కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్, అసంఘటిత కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ఈ బడ్జెట్లో ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్య అన్నారు జరగబోయే జాతీయ సమ్మె లో కార్మికులు,ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ నాయకురాలు నంద్రు సుధారాణి, ధనలక్ష్మి రుక్మిణి, రమాదేవి, హైమావతితదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గ స్థాయి సీఎం కప్పు క్రీడలు నిర్వహణపై సమావేశం



**మధిర న్యూస్ ప్రజా జ్యోతి :**

మదిర నియోజకవర్గ స్థాయి సీఎం కప్పు టోర్నమెంట్ ఫిబ్రవరి 5, 6 తేదీలలో...మదిర ఇండోర్ స్టేడియంలో జరుగుతాయని మధిర ఎంపీడీవో వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అదికారి వై. ప్రబాకర్ మంగళవారం తెలిపారు. నియోజకవర్గము స్థాయిలో ఐదు మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం ఇండోర్ స్టేడియంలో జరిగింది. ఫిబ్రవరి 5వ తేదీన కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలు మొదటి రోజు జరుగును. రెండవ రోజు 6 తేదీన షటిల్, క్యారమ్, చెస్, అద్లెటిక్సు,పోటీలు జరుగును. క్రీడాకారులకు బోజన వసతి కలదు. మొత్తం 480 మంది క్రీడాకారులు, 50 మంది అధికారులు పాల్గొంటారు. ఖో ఖో వాలీబాల్ పోటీలు 1/1/2008 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులు. కబడ్డీ పురుషులు 85 కేజీలు మహిళలు 75 కేజీ లు బరువు లోపల ఉండాలి. ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. చిన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో యస్ జి యఫ్ సెక్రటరీ వై రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మారాబత్తుల జమలయ్య, శ్రీనివాస్ రావు, చైతన్య, బి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, క్రిష్ణా రావు, నాగేశ్వరావు, రవికుమార్, మాదవ రావు, రవి, నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

### -వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలి

### -సింగరేణి సీఐ నునావత్ సాగర్

**కారేపల్లి, ఫిబ్రవరి3, ప్రజా జ్యోతి** : వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలతో వాహనాలను నడపాలని అలాగే ఇప్పటికే వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలని సింగరేణి సీఐ నునావత్ సాగర్ అన్నారు. మంగళవారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో సింగరేణి సీఐ నునావత్ సా గర్,ఎస్ఐ బైరు గోపిల ఆధ్వర్యంలో అన్ని రకాల వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక తరలిస్తున్న లారీలను తనిఖీ చేయగా



ఇప్పటికే పెండింగ్ లో ఉన్న చాలానాలను సంబంధిత లారీ యజమానులచే కట్టించారు. ఈ సందర్భంగా సిఐ సాగర్ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ తో పాటు ఆర్ సి, పొల్యూషన్ దృవపత్రాలు బండి వెంట ఉంచుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా డ్రైవర్ వద్ద ఉండాలన్నారు. ఎలాంటి దృపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సంబంధిత వాహనాన్ని సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి పోలీస్ ని బ్బంది శంకర్,శ్రీకాంత్,కిరణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఒకే వార్డులో ఇద్దరికి కాంగ్రెస్ బిఫామ్ లు..




**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :**

వైరా పురపాలక ఎన్నికల్లో నామినేషన్ వేసిన 12 వ వార్డు ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు మిట్టపల్లి కృష్ణవేణి, ఎడ్లపల్లి వనిజకి మంగళవారం ఇద్దరికీ పార్టీ బి ఫామ్ లు ఇవ్వటం జరిగింది మిట్టపల్లి కృష్ణవేణి, ఎడ్లపల్లి వనిజ ఎన్నికల అధికారులకు బీఫామ్ సమర్పించారు. అయితే ఎడ్లపల్లి వనిజ బీఫామ్ చెల్లదని రాయడంతో ఆమె బీఫామును అధికారులు తొలగించి ఆమెకు ప్రెజీర్ బాక్స్ గుర్తుని కేటాయించారు.

